# శ్రీ రమణ జ్యోతి
ఏప్రిల్ 2018
ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi
April 2018
IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 47వ ప్రవచనం | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| 2. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 11 |
| 3. | శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు | కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | 14 |
| 4. | స్ఫూర్తిదాయకమైన సందేశం | వంగర శ్యామసుందరి | 18 |
| 5. | భగవాన్ యొక్క దైవిక లీలలు | చావలి రమాబాల | 21 |
| 6. | హేమలేఖ వృత్తాంతం | శ్రీవత్సస | 24 |
| 7. | Mind Is the Cause For Suffering | Dr. K. Subrahmanian | 30 |
| 8. | Darshan of Sri Bhagavan: Dispeller Of All Difficulties | V. Ganesan | 34 |
| 9. | I and 'I-I' - (Part 3) | David Godman | 38 |
| 10. | "Looking" for the Ego | D. Samarender Reddy | 46 |
| 11. | Pokkiri Mani | | 48 |
| 12. | Late Have I Loved You | | 50 |



శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)

**Editorial Board:** Telugu: **Dr. V. Ramadas Murthy, Malladi Phanimala, Katravulapalli Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

# ఎఱుక - సాక్షికం, సంపూర్ణం

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 47వ ప్రవచనం

తెలుగు అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

## సమస్య-పరిష్కారం

మానవులకందరికీ సమస్యలు ఉండి తీరుతాయి. ఏ ముని గాని, ఋషిగాని మనకు సమస్యలు అస్సలు తలెత్తవని ఎప్పుడూ చెప్పలేదు. ధ్యానం, పూజ మొదలైనవి చేస్తుంటే, మనకు సమస్య లను ఎదుర్కొనే బలం లభిస్తుంది. భగవాన్ చెప్పేదేమిటంటే, మనం మెలకువగా వున్నప్పటికీ, అంతరంలో మాత్రం ఆ సంగతులు ఎఱుకలోనికి రావు. ఎందుకంటే, తఱచు మన స్పందనలు యాంత్రికంగా వుంటాయి. అలా స్పందించినప్పుడు మన మాటలు మనం చెప్పాలనుకొనేవాటికి భిన్నంగా వుంటాయి. ఎన్నోసార్లు ఇలా జరిగిందేమిటని తరువాత చింతిస్తాము. అనుకోకుండ మాట్లాడామని చెబితే, అవతలి వ్యక్తి తనను గురించి పట్టించుకోకుండ వున్నామని గ్రహిస్తాడు. దానితో సమస్య ప్రారంబం అవుతుంది.

జ్ఞానికి, సాధారణ వ్యక్తికి, స్పందన విషయంలో తేడా ఏముంటుంది? ఆత్మ ఎఱుకలో వున్నందువల్ల జ్ఞానికి చేస్తున్న అన్ని సంగతులు పూర్తిగా తెలుస్తాయి. మనం కూడ అలాంటి స్థితిలో వున్నామని భావించి స్పందిస్తాము. కాని మన చర్యల్లో మనసు పూర్తిగా విషయ నిమగ్నం కాకుండ, సాక్షికంగా మాత్రమే

పని చేసి స్పందిస్తుంది. అందువల్ల సమస్యను మనం ఎదుర్కొనే లోపే, సమస్య మనతో తలబడుతుంది. ఇక అంతటితో సంపూర్ణంగా నిమగ్నం కాని మనసు సమస్యా పరిష్కార దిశలో ప్రగతి సాధించడానికి బదులు, సమస్యలు అసలు విజయ వంతంగా ఎదుర్కొనగలమా లేదా అని చింతించడంలో ధ్యాసను మరల్చుకొంటుంది. మనసు సంపూర్ణంగా నిమగ్నం కాకపోవడ మన్నది నిజానికి ఒక మానసిక సంబంధమైన విషయం. మనసును పూర్తిగా నిమగ్నం చేసిన సందర్భాలలో, సమస్యా పరిష్కారం జరిగిన తర్వాతగాని, మానసిక ప్రక్రియలు పనిచేశాయన్న స్ఫురణ కూడ వుండదు.

సమస్య మానసికమైనది కానివ్వండి, గణితానికి సంబంధించి నది కానివ్వండి, దాని పరిష్కారం యొక్క సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకొన్నప్పుడు వున్నట్లుండి, ఒక మెఱుపు ఆలోచన రావడం, తృటిలో పరిష్కార మార్గం తోచడం జరిగిన దాఖలాలు వున్నాయి. ఎందరో కవులు, గణిత శాస్త్రజ్ఞులు ఈ విషయాన్ని ధృవ పరిచారు. ఉదాహరణకు, ఐన్‌స్టీన్ శాస్త్రజ్ఞుడు రాశి (మాస్)కీ, శక్తికీ సంబంధించిన సమస్య గురించి ఎన్నో సంవత్సరాలు శ్రమించాడు. అతడు ఈ పరిష్కారం కోసం అంచెలంచెలుగా పరిశోధించి వుంటాడని మనం అనుకుంటాము. ఈ విషయంలో ఐన్‌స్టీన్ జవాబు మాత్రం ఆసక్తికరంగా వుంది. ''నేను ఒక రోజు నా బిడ్డను తోపుడుబండిలో ఉంచి, బయట త్రిప్పుతున్నప్పుడు వున్నట్లుండి ఒక ఆలోచన తళుక్కున మెరిసింది. వెంటనే ఇంటికి

వెళ్ళి ఆరు రోజుల పాటు గది తలుపులు వేసుకొని, అదే పనిగా శ్రమించి, సమస్యను పరిష్కరించే సమీకరణమును కను గొన్నాను'' అని అన్నాడు. మెఱుపు ఆలోచన తట్టిన వెంటనే పరిష్కార మార్గం కూడ తోచిందన్న మాట.

ఏదో పద్యం తాలూకు, లేదా పాటకు సంబంధించిన ఒక పదం, లేదా ఒక వరుస కొన్నిసార్లు రోజుల తరబడి మనసులో మ్రోగుతూనే వుండడం ఒక్కొక్కసారి గమనిస్తాం. కాని అది బయట పడడానికి సమయం వచ్చేసరికి మాత్రం ఒక్కసారిగా మొత్తం పద్యమో, గతమో ధారగా ప్రవహిస్తుంది. భగవాన్ రమణ మహర్షి విషయంలో ఇదే జరిగింది. కొంతకాలం పాటు, అలా మదిలో తోస్తూ వచ్చినది కొన్నాళ్ళ తరువాత ఒకదాని వెంబడి ఒకటిగా అలా రోజుకో పద్యం చొప్పున పదకొండు పద్యాలు వెలువడ్డాయి. అవే మహర్షి రచించిన ''పదికలు''గా ప్రసిద్ధి చెందాయి. భక్తుల కోరిక మేరకు భగవాన్ రచనలింకెన్నో చేశారు.

## సాక్షికమైన ఎఱుక

మానసిక శాస్త్రజ్ఞులు మరొక విధమైన అభిప్రాయాన్ని వెలి బుచ్చుతారు. సమస్య ఏర్పడి, దానితో చాలాకాలం పరిష్కారాని కోసం శ్రమపడిన సందర్భాలలో ఒక్కొక్కసారి దానిని గురించిన ఆలోచన మరిచి, పడుకుంటే కూడ పరిస్థితి చక్కబడుతుం దంటారు. పడుకున్నప్పుడు మనసు విశ్రాంతి చెందుతుంది. సుఖ నిద్రావస్థలో వున్నప్పుడు, పూర్తిగా ఎఱుక లేనప్పటికి, మెదడులోనే,

మన చర్యలు, అనుభూతులను ప్రభావితం చేసే ఒక భాగం రంగంలోనికి దిగుతుంది. పూర్తిగా మేలుకొన్న తరువాత అలాంటి సమస్యల పరిష్కార మార్గం మనకు తోస్తుంది. ఈ అనుభవం చాలామందికి కలిగి వుంటుంది. కొందరు స్వప్నావస్థలో ఇలాంటి వెసులుబాటును అనుభవించి వుండవచ్చు కూడ.

ఈ విషయమై భగవాన్ ఇంకొక విధంగా వ్యాఖ్యానిస్తారు. మనం ఎఱుకలో వున్నామని భావించే పరిస్థితి నిజంగా సంపూర్ణ మైనది కాదని, పాక్షికమైనది మాత్రమేనని చెప్పారు. సంపూర్ణమైన ఎఱుకలో వున్నప్పుడు మనం యాంత్రికంగా స్పందించడం. అప్పుడు మనకు సమస్య యొక్క పూర్తి స్వరూప స్వభావాలు అవగతమౌతాయి. అలాంటప్పుడు సమస్య, సమస్యగా తోచదు. విషయం ఎలా వుంటుందంటే, మనకు కోపం వచ్చే ధోరణిలో వున్నామని గ్రహిస్తే, నిజంగా కోపగించుకోము. మనం అత్యాశలో వున్నామని ఎఱుక కలిగితే, మనం అత్యాశకు లోనుకాము. ఎఱుక పాక్షికంగా వున్నప్పుడు మాత్రమే పరిస్థితి మారుతుంది.

మన పరిమితులతో సహా, మనల్ని అంచనా వేసుకొని, యథార్థాన్ని ఒప్పుకోవడం అవసరం. ఆ బేరీజు వేయడం మేధోపరంగా మాత్రమే గాకుండ భావోద్రేకపరంగా కూడ జరిగితే పరిస్థితి అవగతమౌతుంది. లేకుంటే, సమస్యలు ఎదురవుతాయి. అలాగ మన సంగతి మనకు సంపూర్ణంగా తెలియకపోతే, పాక్షిక ఎఱుక మిగులుతుంది. జ్ఞానవర్జితా జ్ఞానహీనచిత్, జ్ఞాన మస్తి కిం జ్ఞాతు మంతరం? జ్ఞానాజ్ఞానాలకు, చీకటి వెలుగులకు,

ఆవల వుండే స్థితిలో ద్వంద్వం అంటూ వుండదు. మనల్ని ఇతరులలో చూస్తాము, ఇతరులను మనలో చూస్తాము. నిజానికి అప్పుడు ద్రష్ట, దృశ్యం అంటూ వుండవు. ఉండేది దృష్టి ఒక్కటే. సాధనలో ప్రగతి ఎక్కువవుతూ పోతే, ఆ స్థితి చేరడానికి వీలవుతుందని భగవాన్ అన్నారు.

## లోకం కోసం

లౌకిక జీవితంలో కొన్ని ప్రత్యేక సందర్భాలలో మన స్పందన మరొక విధంగా వుండాల్సి వస్తుంది. మనకు నిజంగా కోపపడాలన్న ఉద్దేశం లేదని మన అవగాహనలో వున్నప్పటికి, బాహ్యంగా కోపం ప్రదర్శించాల్సి వస్తుంది. ఉదాహరణకు, ఒక దిగువ తరగతి ఉద్యోగి ఎంత చెప్పినప్పటికీ, చేసిన తప్పునే మళ్ళీ మళ్ళీ చేస్తుంటే, అతనిని సరియైన బాటలో పెట్టడానికి, పై అధికారి హృదయంలో కోపం లేనప్పటికి, కోపపడాల్సి వస్తుంది. మన పిల్లల విషయంలో కూడ అట్లాగే జరుగుతుంది. శ్రీరామకృష్ణ పరమహంస ఒక కథ చెప్పేవారు. ఒక పాము చాలామందిని కరచి గాయపరిచింది. అటుగా వెళ్తున్న ఒక సన్యాసి జనాన్ని అలా గాయపరచడం మంచిది కాదని చెప్పి తన దారిన వెళ్ళిపోయాడు. మళ్ళీ ఎప్పుడో ఆ దారిన వచ్చిన అతనికి ఆ పాము ప్రాణాంతక స్థితిలో కనిపించింది. సంగతేమిటని పామును అడిగాడు. అందుకు పాము, "ఏముంది, మీ సలహాను పాటించి నేను ఎవ్వరినీ కరవక పోయినప్పటికి, అందరూ నన్ను రాళ్ళతో కొట్టారు. ఈ స్థితి వచ్చింది" అన్నదట. దానికి ఆ సన్యాసి "ఎవ్వరినీ గాయపరచ

వద్దని చెప్పానుగాని, నిన్ను బుసకొట్టి భయపెట్టవద్దన్నానా?'' అని బదులిచ్చాడు.

అవతారపురుషుడైన శ్రీరామచంద్రుడు సీతాపహరణ జరిగినప్పుడు, మానవరూపంలో వున్నందున విపరీతమైన దుఃఖాన్ని ప్రదర్శించాడు. శ్రీకృష్ణుడు కూడ లోక కల్యాణం కోసం నిజంగా అనుకోనప్పటికి, ఎన్నో కార్యాలు చేయాల్సి వచ్చింది. కాని వాళ్ళు ఎందుకు చేశారో వాళ్ళకు తెలుసు. భగవాన్ రమణమహర్షి కూడ ఒకప్పుడు అలా ప్రవర్తించవలసి వచ్చింది. రమణ జయంతి రోజున పేదలకు పంచడం కోసం భక్తులొకరు వస్త్రాలను ఆశ్ర మానికి అందజేశారు. భగవాన్ ఆ పనిని సర్వాధికారికి కేటాయించారు. కాని ఎందుకో సర్వాధికారి పంపకం చేయలేదు. ఆశ్రమంలో ఎవరో ఆ విషయాన్ని భగవాన్ దృష్టికి తెచ్చారు. భగవాన్ పెద్ద స్వరంతో ''పేదలకు పంచమని ఎవరో మనకు వస్త్రాలను ఇచ్చారు. మీరు ఆ పనిని ఎందుకు చేయలేదు?'' అని తీవ్రంగా మందలించారు. సాధారణంగా ఎప్పుడూ గొంతెత్తి గద్దించి ఎరుగని భగవాన్ అలా స్పందించేసరికి ఆశ్రమంలో అందరూ విస్తుపోయారు. కాని, ఒక్క క్షణంలో ఏమీ జరగనట్లు మామూలు స్థితికి వచ్చారు. అదే భగవాన్‌కూ మనకూ వున్న తేడా, మనకైతే మొహాలు ఎఱ్ఱబడతాయి. మన గురించి, తిట్టి నందుకు ఇతరుల గురించి, చాలాసేపటి దాకా చింతిస్తూ కూర్చుంటాము. మన పిల్లల విషయంలో కూడ వారి బాగు కోసం కొన్ని సమయాల్లో కోపం ప్రదర్శిస్తాం. వాళ్ళ మీద ప్రేమతో అలా చేస్తాము గనుక,

వెంటనే తేరుకుంటాం. కొన్ని సందర్భాలలో అలాగ స్పందించాల్సి వస్తుంది.

## ధ్యానం పై పరిశోధనలు

జపాన్‌కు చెందిన మానసిక శాస్త్రజ్ఞులిద్దరు ధ్యానం యొక్క ప్రభావాన్ని గురించి శాస్త్రీయ పరిశోధనలు చేశారు. రెండు వర్గాలు- ధ్యానం చాలా కాలంపాటు చేస్తూ వుండిన కొందరు, ధ్యానం చేసే అలవాటులేని మరికొందరిపై ఈ పరిశోధనలు జరిగాయి. మేధోపరమైన అంశాల కొలతలను చేయడానికి ఉపయోగపడే పలు సాధనాలను వాళ్ళ శరీరాలకు తగిలించి ప్రయోగాలు చేశారు. ఒక గదిలో గోడ గడియారం శబ్దం (టిక్-టిక్‌లు) తప్ప అంతా నిశ్శబ్దంగా వుంది. ఆ మూసిన గదిలో ఒకరి తరువాత ఒకరిని 5-10 నిమిషాల పాటు వుండమన్నారు.

ఫలితాలను విశ్లేషించిన శాస్త్రజ్ఞులు, అలవాటుగా ధ్యానం చేస్తుండిన వారు, ధ్యానం అలవాటు లేని వారి మధ్య కొన్ని తేడాలు కనుగొన్నారు. ధ్యానం చేయడం అలవాటులేని వ్యక్తులకు లోపల గడియారపు ''టిక్-టిక్''ల శబ్దం ఎఱుక లోనికి రాలేదు. అలవాటుగా ధ్యానం చేసేవారు ఆ శబ్దాలను ప్రతి ఒక్క శబ్దాన్ని గుర్తించారు. అంతేగాకుండ, మొదటి శబ్దాన్ని ఎంత తీవ్రంగా విన్నారో, ఆఖరి శబ్దాన్ని కూడ అంతే తీవ్రతతో విన్నట్లు నమోద యింది. అంటే ధ్యానం వల్ల వారి బాహ్య విషయాల ఎఱుక ఎక్కువ అయినట్లు నిర్ణయించారు. కాని మేధోసంబంధమైన కొలత (ఐ.క్యూ)ల్లో ఈ రెండు వర్గాల మధ్య తేడాలు మాత్రం

కనిపించలేదు. ఆధ్యాత్మిక పరమైన భేదాలు వాళ్ళ మధ్య ఉన్నాయా అన్న విషయాన్ని మాత్రం ఆ పరిశోధనతో చెప్పలేమన్నారు. వాటిని కూడ కొలవగల అవకాశాలు వున్నాయన్నారు.

ఏమైనప్పటికి, పిల్లల్లో ధ్యానం చేసే అలవాటును నియమంగా పెంపొందింప జేయాలి. కొన్ని దేశాలలో పైలట్ల వంటి ఉద్యోగులకు ధ్యానంలో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. దానితో వ్యక్తులకు పరిసరాల ఎఱుక ఎక్కువవుతుంది. క్రమంగా అది పరిపూర్ణ ఆత్మ ఎఱుకకు దారి చూపుతుంది. పాక్షికమైన ఎఱుక మనిషిని కోరికల వైపు ప్రలోభపెడుతుంది.

* * *

**నేను అను ఉత్తమ పురుషముండినట్టయిన నీవు వాడు మధ్యను ప్రథమ పురుషములును యుండును. ఉత్తమ పురుష తత్వము నెఱుగుటచేత నేను లేకపోగా, అవియును యేకమైనదియే తన స్వభావ స్థితి యగును.**

*(మూలము: శ్రీ భగవానుల వారి 'ఉన్నది నలుబది')*

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagavan)

ఆంగ్లమూలం: టి.కె. సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

## శ్రీ భగవాన్ తరచూ ఉదహరించే రిభుగీత సారమిది

“ఆత్మ ఒక్కటే. అది పరిపూర్ణము. ప్రజ్ఞ. పరబ్రహ్మము. నాశనము లేనిది. ఆత్మకు ఆది, అంతములుండవు. ఆత్మ తక్క వేరొకటి లేదు. ‘నీవు’, ‘నేను’, ‘ఆయన’ (దైవము) - సర్వస్వమూ అంతయూ పరమాత్మయే. ఆత్మకు వేరుగా ఒక్క అణువు కూడా లేదు. అది అఖండ ఏక రసము. అందువలన ‘అహం బ్రహ్మాస్మి’ అనునది అనంతమూ, నిజ జ్ఞానము. నా నిజ స్వరూపము ‘సత్-చిత్-ఆనందము’ అని తెలుసుకో. జాతి, కులము, జన్మ భేదములు నాకు లేవు. నేను పరమాత్మ స్వరూపమునే కాక వేరొక్కడిని కాదు. జాజ్వాల్యమైన ప్రకాశముతో వెలిగి పోవు నేను అనంతుడను - పరిపూర్ణ స్వరూపుడను. మచ్చలేని వాడను. సర్వ స్వతంత్రుడను. బంధరహితుడను. ఇంద్రియములకు, ప్రాణము నకు, ఆలోచనలకు, మనస్సునకు, బుద్ధికి, అహంకారమునకు అతీతుడను. పంచకోశములు నన్ను బంధింపవు. చావు, పుట్టుక- చరాచర ప్రపంచములు ఇవేవీ నన్ను అంటవు. ‘తత్వమసి’. కఠోర విచారణ, విశ్లేషణ వల్ల జీవాత్మ-పరమాత్మ ఒక్కటే అనునది మనకు అనుభవములోనికి వస్తుంది.

“ఈ ప్రపంచ మాయ నిన్ను స్పృశించదు. నీవు మచ్చలేని

ఆనంద స్వరూపుడవు. అనిశ్చితి, కారణా కారణములకు అతీతుడవు. వేదాంతమునకు మూలము నీవు. ఆకాశమును అధిగమించిన అభేద్య రూపుడవు నీవే ఆత్మవు. నీకు వృత్తులూ, మార్పులూ లేవు. మనస్సు కానీ వాక్కుగానీ నిన్ను గ్రహించ లేవు. ఇక్కడ, అక్కడ, ఇది, అది, నేను, నీవు - ఇవన్నీ మనస్సుకు సంబంధించినవి. ధాతువులూ, వాటి మిశ్రమములూ - అన్నీ మనస్సు కల్పితములే. కాలమూ, వస్తువులూ, రోదసీ, గ్రహములూ, మానవులూ, దేవతలూ, సృష్టి స్థితి కారకులనబడు నారాయణుడు, చతుర్ముఖుడు, గురువు, శిష్యుడు అన్నీ మనస్సు పోకడలే కాని వేరు కావు.

నిజమైన పూజా విధానమిది: ''ఎల్లప్పుడూ నిండి ఉండే బ్రహ్మానంద సాగరాన్ని నేను'' ఈ భావనయే పరమాత్మునకు మనము చేయవలసిన అభిషేకము. ''శృంఖలాలు లేని వైశాల్యమే నేను'' ఈ ఆనందమే సదాశివునకు మనము అర్పించవలసిన వస్త్రము. ''అహం బ్రహ్మాస్మి'' - యీ అనుభవమే సదాశివునికి మనము అర్పించగలిగిన ఆభరణాలు. గుణాతీత స్థితి చేరుకొనుటయే మనము సదాశివునికి అర్పించగల మహా ప్రసాదము.

## గురువు-ఆత్మ-దైవము

అన్నియూ ఒక్కటే అని గ్రహించుటయే సదాశివునికి మనము చేయగల బిల్వార్చన. పూర్వ వాసనలన్నియు నశింప చేసుకొనుటయే సదాశివునికి మనము అర్పించగల ధూప

నైవేద్యము. 'నేనే గుణాతీతుడనైన పరమాత్ముడను' అన్న గ్రహింపే సదాశివునకు మనము అర్పించగల హారతి. జీవాత్మ-పరమాత్మ ఒక్కటే అని తెలుసుకొనుటయే సదాశివుని ముందు మనము అర్పించగల సుగంధ ద్రవ్య ధూపము. అదే పుష్పాలంకరణ. అదే నామ సంకీర్తన. నామరూప రహితులుగా ఉండు స్థితి అదే.

**తలంపులు కలుగుతుంటే వానిని అక్కడికక్కడే (పుట్టినచోటే) అప్పటికప్పుడే విచారణ చేత నశింపజేయుటయే వైరాగ్యము. మనస్సులో ఎంత వరకు విషయవాసనలు మిగిలి ఉంటాయో అంతవరకు నేనెవడను? అనే విచారణ అవసరం. ముత్యాలను సంపాదించేవాడు తన నడుముకు రాళ్ళను కట్టుకుని మునిగి సముద్రగర్భంలో ఉండే ముత్యాలను సంపాదించే విధంగా ప్రతి ఒక్కడు వైరాగ్యాన్ని పూని తనలో లోతుగా మునిగి ఆత్మ ముత్యమును పొందవలెను.**

*(మూలము: నేనెవడను?*
*భగవాన్ శ్రీరమణమహర్షుల ద్రవిడభాషా*
*గ్రంథమునకు శ్రీ ప్రణవానందుల అనువాదము)*

# మహాపాత్ర దావె

- కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

భగవాన్ రమణమహర్షి యొక్క జీవితకాలంలో వారి అపారమైన దయకు పాత్రులై తమ జీవితాలలో ప్రశాంతతను అనుభవించిన అనేక మందిలో మహాపాత్ర దావె ఒకరు. ఆత్మ సాక్షాత్కారాన్ని సాధించడానికి ఆత్మ విచారణ సూటియైన మార్గమని బోధించిన మహర్షి యొక్క తాత్వికతను అవగాహన చేసుకొనడానికి వీరి జీవితంలోని సంఘటనలు ఎంతగానో దోహద పడతాయని చెప్పవచ్చు.

దావెగారు హైదరాబాద్‌లోని శ్రీరమణకేంద్రాన్ని స్థాపించిన వాళ్ళలో ఒకరు. అసలు చెప్పాలంటే హైదరాబాదులో మొట్టమొదట రమణభక్తుల కోసం ఆయన ఒక ధ్యాన కేంద్రాన్ని మొదలు పెట్టారు. దానినే 'రమణ భక్తమండలి' అనేవారు. అందులో అనేక సత్సంగాలు జరిగేవి. ప్రతి గురువారం దావె గారి ఇంట్లో ఈ సత్సంగాలు నిర్వహించేవారు. పలు భక్తులు పాల్గొనే ఈ సమావేశాలలో హైదరాబాదులోని ముఖ్య భక్తులు, డా. కె.ఎస్., ప్రొ. శివమోహన్ లాల్, ప్రొ. శిష్టా సుబ్బారావు వంటి ప్రముఖులు హాజరయ్యేవారు. ఈ భక్తమండలి 1956 సం॥ "రమణ స్తుతి" అనే గ్రంథాన్ని ఆవిష్కరించింది.

మహాపాత్ర దావెగారు సికింద్రాబాదులోని ఒక గుజరాతీ స్కూలులో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చిన్నప్పటి నుండి ధార్మిక చింతన గల దావె అనుకోకుండ 1939 సం॥లో "నేనెవరు"

అన్న గ్రంథాన్ని చదవడం తటస్థించింది. వెంటనే ఎంతగానో ప్రభావితుడై, ఆ క్షణంలోనే శ్రీరమణులే తమ గురువు అని నిశ్చయించుకున్నారు. అప్పటి నుండి వారిని దర్శించుకోవాలన్న గాఢమైన కోరిక వున్నప్పటికి, ఆర్థిక స్తోమత అందుకు సహకరించ లేదు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న దావెగారికి తలవని తలంపుగా 1943 సం॥లో భగవాన్ దర్శనం లభించింది. ఒక విద్యార్థి తండ్రి తన కుమారుడిని మనోవికాస యాత్రకు తీసుకెళ్ళ మని దావెను కోరారు. అందులో తిరువణ్ణామలై యాత్ర కూడ చేర్చి దావె భగవాన్ దర్శనాన్ని చేయగలిగారు. అలా భగవాన్ తనకు దారి ఖర్చులకు ఏర్పాటు చేసినట్లు దావె భావించారు.

మహర్షిని దర్శించిన వెంటనే ప్రశాంతతను వెదజల్లే వారి తేజస్సు వారి అంతరాంతరాలలోకి దూసుకుపోయి, ఎంతో ఓదార్పు లభించింది. ఎన్నో ప్రశ్నలు సందేహాలతో వచ్చిన దావెకు అన్ని సందిగ్ధతలు తొలగిపోయాయి, సమాధానాలు లభించాయి. ఆనందంతో నిండిపోయిన మనసుతో, తనను తాను శ్రీ భగనాన్‌కు అర్పించుకున్నారు. అప్పటి నుండి మనసు ఉవ్విళ్ళూరుతుండ డంతో దావె తరచు తిరువణ్ణామలై వెళ్ళి వస్తూండే వారు. ఈ పోకడను గమనించిన కుటుంబ పెద్దలు అతను వైరాగ్య దిశలో వెళ్తున్నట్టు సందేహించడంతో, తనతో ప్రతిసారి భార్యను కూడ తోడు తీసుకెళ్ళేవాడు.

తరచు సెలవులు పెడుతున్న దావెగారి పద్ధతి ఆయన పని చేస్తున్న స్కూలు యాజమాన్యానికి నచ్చకపోవడంతో ఆయనే

1946 సం॥లో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా ఇచ్చారు. త్వరలోనే తమ షరతులకు అంగీకరించిన ఒక అచ్చు ఆఫీసులో తాత్కాలికంగా చేరారు. దానితో 'ఉపదేశసారం' పుస్తకాన్ని గుజరాతీ భాషలో అచ్చువేయడం వీలయింది.

మోకాళ్ళ నొప్పితో బాధపడే తమ తల్లికి దావె భగవాన్ ఫోటో ఎదుట వెలిగించిన అగరువత్తుల ధూళిని నమ్మకంతో రాసుకోమని సలహా ఇచ్చారు. అలా చేయడంతో నొప్పి తగ్గింది. ఆమె కూడ దావెతో బాటు రమణాశ్రమం సందర్శించింది. మహర్షి భక్తురాలైన ఆమె, అప్పటికే శ్రీకృష్ణ భక్తురాలు. ఆమె తమ ఆరోగ్యాన్ని, అంతంత మాత్రంగా వున్న దావె ఆరోగ్యాన్ని మెరుగుపరచమని భగవాన్‌ను అడుగుదామనుకొంది. వారి దర్శనంతో నోట మాట రాలేదు. కృష్ణ పరమాత్ముని దర్శనాన్ని ఇప్పించమని ప్రార్థించారు. ఆశ్చర్యకరంగా హాలులో మరెవ్వరు లేనట్లు, శ్రీకృష్ణుని వదనం మాత్రమే కనిపించింది. ప్రక్కరోజు అదే తరహాలో ఆమె వేడుకున్నట్లు, శ్రీరాముడు, లక్ష్మీదేవి స్వరూపాల దర్శనం కలిగింది. భగవాన్ పై భక్తి అపారమైంది ఆమెకు. అలాగే, రజాకార్ల గొడవలతో క్షేమం కోసం దావె కుటుంబం తిరువణ్ణామలైలో తలదాచుకున్నారు. అక్కడ రెండు నెలల పాటు వున్న తరువాత, దావె గారి తండ్రి కూడ భగవాన్ భక్తులయ్యారు.

వారి జీవితంలో మరొక అపూర్వ సంఘటన జరిగింది. ప్రొ. శివమోహన్ లాల్‌తో బాటు ఆయన ఆశ్రమ స్వర్ణోత్సవాలకు బయలుదేరారు. బస్సులన్ని ఆపేసిన పరిస్థితుల్లో వేలూరులో

చిక్కుకున్నారు. ప్రక్కరోజు ఉత్సవం, ఏభైమైళ్ళ దూరం. ఆ చిక్కు పరిస్థితుల్లో వాళ్ళు బసచేస్తున్న హోటల్‌కు ఒక మిలిటరీ ట్రక్ వచ్చి వీళ్ళను తిరువణ్ణామలై తీసుకెళ్ళింది. దాన్ని భగవాన్ అనుగ్రహంగా భావించారు. అలాంటివి ఆయన జీవితంలో ఎన్నో జరిగాయి.

1947 సం॥ నుండి సౌరాష్ట్ర ప్రభుత్వంలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న దావె గారికి, భగవాన్ దేహ అనారోగ్యం గురించి 1949 సం॥లో తెలిసింది. సెలవు ఇవ్వని ప్రభుత్వం ఆయన నిరాహార దీక్షతో 15 రోజుల సెలవు మంజూరు చేసింది. ఆశ్రమంలో భగవాన్ ఆరోగ్య పరిస్థితిని గమనించిన దావెకు తిరిగి వెళ్ళాలనిపించక ఉద్యోగానికి రాజీనామా ఇచ్చారు. భగవాన్ మహా నిర్వాణం వరకు అక్కడే ఉండిపోయారు. అప్పటికే తిరువణ్ణామలైలో నివాసం ఉండడానికి ఒక స్థలాన్ని కొనుగోలు చేసినప్పటికీ భగవాన్ మహాసమాధి తరువాత అక్కడ ఉండలేక పోయారు. ఆ స్థలాన్ని భగవాన్‌కు 22 సం॥లు క్షురకునిగా పనిచేసిన నటేశన్‌కు ఇచ్చారు.

రమణ మహర్షి గురించి మాట్లాడినపుడెల్ల వారు స్వయంగా బ్రహ్మం అని స్పష్టంగా చెప్పేవారు.

*ఆధారం: శ్రీరమణమహర్షితో ముఖాముఖి*

*సేకరణ: కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి*

# స్వామి రాజేశ్వరానంద గారి స్ఫూర్తిదాయకమైన సందేశం

- వంగర శ్యామసుందరి

పాండిత్యమనే ముసుగును తొలగించుకుని భగవత్ ధ్యాసలో సదా జీవించే వారు పూజనీయులు. అసత్యమైన ఈ జీవితాన్ని నిరసించి ఆత్మజ్ఞాన గీతాన్ని ఆలాపన చేసేవారి జన్మ ధన్యం. సర్వోత్కృష్టమైన ఆత్మలో మౌనంగా సంస్థితమైన వారిదే నిజమైన ఆనందం.

కాలేజి క్లాసురూమ్‌లలో ఏదో ఒక విషయంపై పెద్దగా వాదించుకునే విద్యార్థుల మాదిరి, ఈ ప్రపంచములోని ప్రజలు వారి శక్తిని వివాదాలలో వృథా చేస్తున్నారు. బాగా చదువుకున్న వారు కూడా మౌనం కంటే సందడికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనివలన, సూక్ష్మమైన, అందమైన, సారవంతమైన జీవితాంశాలు మరుగున పడి పోతున్నాయి. మౌనం ఒక అద్భుతం. అది ఒక ఆంతరంగిక శక్తి. కాని అహంకారం ఆడే ఆటలలో జనించే శబ్దమే ప్రపంచంలోని గందరగోళం అంతా.

జ్ఞాన సముపార్జన అనే మకిలిని వదిలించుకుని మనసును సత్యం (దైవం)తో నింపుకోవాలి. నీ చెవులు ప్రపంచపు ధ్వనులతో నిండిపోతే నీ ఆత్మ యొక్క పిలుపును ఎన్నటికీ వినలేవు. హృదయం నిండా ఆనందంతో గీతాలాపన చెయ్యి. సత్యభరితమైన జీవితంలో భగవంతుని పిలుపుకు నీ హృదయ గీతం అనువాద

మౌతుంది. అల్పమైన బలహీనతలను అధిగమనించిన నీ జీవితం ఆధ్యాత్మిక మార్గాన్వేషకులకు ఆదర్శం కావాలి.

నీకు దేహాత్మ భావం ఉన్నంత వరకు, దాని నీడలా దుఃఖ భూయిష్టమైన ఈ ప్రపంచమూ ఉంటుంది. కాని దైవాత్మ భావం యొక్క వెలుగులో నీ హృదయంలోని ఆత్మ ప్రస్ఫుట మౌతుంది. నీ మనస్సు, హృదయమూ మాత్రమే కాదు నీ ఉనికి మొత్తం ఆత్మతో అనుసంధానమవ్వాలి. ఇక నీవు నిర్ణయించుకునే గొప్ప ఆదర్శాలు కాని, లేక అల్పస్థాయి కోరికలు, వాటి ప్రభావం కాని నిన్ను తాకవు.

నువ్వు జీవితంలో ఒక్క అడుగు ముందుకు వెళ్ళాలంటే, ఇది కఠినమైన మార్గమని తప్పించుకుపోయే ప్రయత్నం చేయ వద్దు. నీలోని అహంకారంతో (దేహాత్మభావంతో), దాని కోరికలతో నిరంతరం మనస్ఫూర్తిగా పోరాడు. ఎంతో ఆకర్షణీయమైన ఈ కోరికలు బంగారుపూత పూసిన విషపు మాత్రలు. వాటిని నశింప జేయడం ద్వారానే సత్యభరితమైన జీవనం ఇచ్చే ఆనందాన్ని స్వీకరించేందుకు అర్హుడవౌతావు.

ఇప్పుడు మన చైతన్యం కోరికలనే మరకలతో కూడి వుంది. దానిని వదిలేసి శుద్ధ సత్వ చైతన్యాన్ని అనుభవం చెందు. అప్పుడు సంసారంలో ఆటంకాలుగా కన్పించే ప్రతి వస్తువూ, సంఘటనా నువ్వు అనంతమైన ఆనందాన్ని అందుకునేందుకు సోపానాలుగా మారుతాయి.

ఇంద్రియానుభవమనే లోయలోకి దిగడం మొదలెడితే ద్వైతం

అనే భ్రమ ప్రతిక్షణం నిన్ను వెంటాడుతుంది. నువ్వే దాని ప్రభావానికి లోనవుతావు. పగిలిన దీపం వంటి మనస్సు వైపు నుండి ఆత్మవైపు దృష్టి మరల్చు. దేహాతీతమైన ఆత్మసాక్షాత్కార మనే ఆనందపారవశ్యపు తేజస్సును తిరిగి పొందుతావు.

ఫలితాన్ని ఆశించకుండా కర్మను చెయ్యి. ఒక కోరిక ద్వారా ఇంకొక కోరికను తొలగించు. చివరకు ఆత్మ వెలుగులో కోరికలు నిశ్శేషం అవుతాయి. శుద్ధి అయిన మనసుని ఆత్మలో కరగనివ్వు. కరతనూ, కర్మనూ ఇంద్రియాల ద్వారా కర్తృత్వ భావనతో కలుపుతున్న అంతరక్రియయే మనస్సు. కాబట్టి మనస్సు కరిగిపోతే ఆత్మానందము శాశ్వతంగా లభ్యమౌతుంది.

జీవుడు తన పరిమితత్వాన్నుండి అనంతత్వానికై పడే తపనే భక్తికి పుట్టుక స్థానము. అది ఒక ఇంద్రియానుభవం కాదు. నిజాయితీగా శుద్ధమైన భక్తితో భక్తుడు జాలువార్చే అశ్రువులలో అతని శక్తి ఇమిడి ఉంది. బుద్ధికి అతీతమైన సత్యాలను దైవానికి విన్నవించుకునే ఉద్వేగభరితమైన ప్రతి క్రియ అది. నీ నేత్రాల నుండి భాష్పధారలు పొంగిపొరలగానే నీ హృదయం ఒక్కసారి అనంతంలోకి నెట్టివేయబడుతుంది. నీకింకే ఆదర్శమూ అవసరం లేదు. నీకు నువ్వే ఆదర్శం. ఇతరులెవరైనా నిందిస్తే నిన్ను నువ్వే నిందించుకుంటున్నానని భావించు. సూక్ష్మం సర్దుకుని సవ్యంగా ఉంటే స్థూలం నీకు అనుకూలమౌతుంది. నీ హృదయాంతరాలలో నుండి ఉత్తేజాన్ని పొందు. నీ ఆలోచనలకు బాహ్యరూపమే ఈ విశ్వం. 'నేను' అనే అహంకారాన్ని తోసెయ్యి, నీ నిజస్వరూప విభవం ప్రత్యక్షమౌతుంది.

# భగవాన్ రమణుల దైవిక లీలలు

- చావలి రమాబాల

## అరుణాచలునిచే నిర్దేశింపబడినది

భగవాన్ కొండపై ఉన్నప్పుడు శృంగేరి మఠములో నుండి ఒక బ్రాహ్మణ అర్చకుడు ఆయనను చూడవచ్చారు. అతను భగవాన్ పట్ల బాగా ఆకర్షితులై భగవాన్ కూడా శృంగేరి మఠ పరంపరలో వుంటే బాగుంటుందని భావించారు. అలాంటి వారు శాస్త్రోక్తంగా సన్యాసం పుచ్చుకోవాలి. కాని భగవాన్ అటువంటి సన్యాసము స్వీకరించక పోవడం సమస్యగా ఆయనకు తోచింది.

ఆయన భగవాన్ ముందు వినయముగా నిలబడి ''స్వామీ, మీరు బ్రాహ్మణులు. సన్యాసం స్వీకరిస్తే మీరు శృంగేరి మఠ గురుపరంపరలో కలియవచ్చు. మీరు జంధ్యం ధరించ వలసిన అవసరం లేదు. తెల్లని వస్త్రము యొక్క పీలికను అలా ధరించిన చాలును. మీరు అనుమతిస్తే నేను ఏర్పాట్లు చేస్తాను'' అన్నారు.

భగవాన్ మౌనంగా అంతా విన్నారు. ఆ అర్చకుడు తాను ఊళ్లోకి వెళ్ళి మూడు గంటల తరువాత వస్తానన్నాడు. ఆయన వెళ్ళిన అరగంటలోపే ఒక వృద్ధ బ్రాహ్మణుడు ఒక బట్టల మూటతో వచ్చి, భగవాన్‌తో, ''నేను ఎనిమిది గంటలకే రావలసింది రైలు ఆలస్యమయింది. ఉదయపు కాలకృత్యాలను తీర్చుకొని స్నానం చేసి వస్తాను. నా మూటను జాగ్రత్తగా చూడు అబ్బాయీ'' అని వెళ్ళాడు. ఆ వృద్ధుడెవరో సరిగా తెలియ లేదు కాని భగవానుకు ఆయన బాగా పరిచయస్తునివలె తోచింది. నన్ను తెలిసిన వారు ఎవరూ నాకు పనులు చెప్పరు. నాతో అంత చనువుగా వ్యవహరించినది ఎవరై వుంటారని

అనుకున్నారు. తీవ్రమైన భగవద్శక్తి ప్రేరణతో భగవాన్ ఆ మూటను విప్పి చూడగా అందులో ఒక పంచె కొన్ని పుస్తకాలు కనిపించాయి. "అరుణాచల మహత్యము" అన్న ఒక సంస్కృత పుస్తకము కూడ వుంది. భగవాన్‌కు అరుణాచల పురాణము తమిళములో పరిచయం కాని సంస్కృతములో వున్నది కొత్తది. ఆ పుస్తకాన్ని అటు ఇటు త్రిప్పి చూస్తే భగవాన్‌కు రెండు శ్లోకాలు దృష్టిలో పడ్డాయి. ఆ రెండింటిని ఒక కాగితముపై రాసుకొని, మూటను తిరిగి కట్టివేశారు. ఇంతలో పళనిస్వామి భోజనము తీసుకొని రాగా, భగవాన్ భోజనం పూర్తి చేసి ఆ మూటకై చూస్తే అది కనిపించలేదు. ఆ బ్రాహ్మణుడు తిరిగి రాలేదు. పళనిస్వామికి ఈ జరిగినది ఏమీయు తెలియదు.

మధ్యాహ్నం 3 గంటలకు శృంగేరిమఠ అర్చకుడు వచ్చాడు. భగవాన్ ఆయనకు తాను రాసుకున్న శ్లోకాలను చూపారు. అది చదివి ఆయన భగవానుకు ప్రణమిల్లి మౌనంగా వెళ్ళిపోయారు. ఆయన తిరిగి మఠము చేరిన పిదప మఠాధిపతి శ్రీ నరసింహ భారతీ స్వామికి జరిగింది చెబితే స్వామివారు భగవాన్ కార్యములలో తలదూర్చరాదని అర్చకుని గట్టిగా మందలించారు. భగవాన్ శ్లోకాలను తమిళంలోనికి అనువదించడం జరిగింది.

## అసలైన శిష్యుడు

దేశూరమ్మ తమ ఊరి నుండి భగవాన్ దర్శనార్థం ఒక యువకుడిని తరువణ్ణామలైకి పంపింది. ముస్లిం అయినందున ఆ యువకుడు సందేహిస్తూ గిరిని ఎక్కి విరూపాక్ష గుహను చేరాడు. ఆ రోజుల్లో అక్కడి భక్తులందరూ భగవాన్‌ను గుహలో ఒంటరిగా వదలి, భిక్ష కోసం ఊళ్ళోకి వెళ్ళి వచ్చేవారు. ఆ యువకుడు గుహను చేరేసరికి భగవాన్ ఒంటరిగా ఉన్నారు.

గుహలోపల భగవాన్ చలనం లేకుండ కూర్చొని ఉన్నారు. భగవాన్ ఆ యువకుడిని చూశారు. వారి మధ్య సంభాషణ ఏమీ జరగలేదు. యువకుడు కదలక నిలిచి అమితానందంతో పరవశుడై అలాగే ఉండిపోయాడు.

భిక్షాటన నుండి భక్తులు తిరిగి వచ్చే సమయానికి ఎవరో క్రొత్త యువకుడు గుహ బయట, మహర్షి గుహ లోపల, చలనం లేకుండా వుండడం గమనించారు. ఆ ముస్లిం యువకుడు మళ్ళీ స్పృహలోనికి వచ్చి గమనిస్తే, ఏడు గంటల సమయం గడిచిందని తెలిసింది! గురు,శిష్యుల మధ్య అంతసేపు ఏమి జరిగిందన్నది, సాధారణ వ్యక్తుల అవగాహనకు మించిన విషయం.

కొన్నాళ్ళ తరువాత, ఆ యువకుని మరణవార్త విన్న మహర్షి అతని అంత్యక్రియలను శైవ పవిత్రగ్రంథమైన “తిరుమందిరం”లో చెప్పబడినట్లు జరిపించమని కుంజుస్వామిని దేశూర్‌కి పంపారు. ఆ యువకుని అంత్యక్రియల రోజున ఆ గ్రామంలో చాలా పెద్ద వర్షం కురిసింది. అక్కడ గుమిగూడిన అన్ని మతాలకు చెందిన అశేష ప్రజానీకం వర్షంలో తడుస్తూనే కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి దేవాలయ అధికారులు అంతిమ యాత్రకు ముస్లిం యువకునికి ఆలయం యొక్క బండిని పంపించారు. అప్పటి వరకు దేవుళ్ళ ఊరేగింపుకు వాడబడుతున్న ‘వాహనం’ ఒక ముస్లిం యువకుని భౌతిక శరీర యాత్రకు ఉపయోగించబడింది. దేశూరు గ్రామ ప్రజలు ఈ రోజు కూడ ఆ యువకుడిని ‘మస్తాన్ స్వామి’గా పూజిస్తారు. భగవాన్ యొక్క ఆ నిజ భక్తుడు తనకు గురువు నుండి లభించిన జ్ఞానాన్ని సాధకులందరికీ పంచు తున్నాడు.

# త్రిపుర రహస్య - హేమలేఖ వృత్తాంతం

మూలం: శ్రీ వి. కృత్తివాసన్ అనువాదం: శ్రీవత్సస

(గత సంచిక తరువాయి)

## ఆత్మవిచార మార్గం

హేమలేఖ తన భర్త హేమచూడునికి ఆత్మవిచార మార్గాన్ని తెలుప మొదలుపెడుతూ, ఇలా అంది: ''రాకుమారా! ఆత్మ యొక్క స్వభావాన్ని నిశితబుద్ధితో విచారించండి. ఆత్మ ఒక వస్తువు కాదు. దానిని మనం చూడలేము, వర్ణించలేము. ఆత్మకు నిశ్చిత ప్రమాణాలు ఏవీ వుండవు. ఎవరూ దాని గురించి బోధించలేరు. కాని మీలో వున్న దానిని అనుభవించవచ్చు. ఎందుకంటే అది నిష్కల్మష బుద్ధిలో వుంటుంది. కులదైవంతో మొదలుకొని, సూక్ష్మాతిసూక్ష్మమైన జీవి వరకు, అందరిలో, అంతటిలో వ్యాపించి వుంటుంది. దానిని బాహ్యం నుండి ఏదీ ప్రకాశింప జేయజాలదు. కాని అది అన్నింటిని అన్నిచోట్ల ప్రకాశింపజేస్తుంది. ఆత్మసాక్షాత్కార మార్గాన్ని మాత్రమే నేను విశదంగా తెలియజేయగలను''.

మరిన్ని సూచనల కోసం హేమచూడుడు ఆతృతతో ఎదురు చూశాడు. ఆమె ''మీరు, 'నేను', 'నాది' అన్న భావనలతో కలుషితమైనంత కాలం, ఆత్మను కనుగొనలేదు. ఎందుకంటే, అది ఆ తరహా ఎఱుకకు అతీతమైనది. 'నా ఆత్మ' అంటూ దానిని అనుభవంలోనికి తేలేము! 'నాది' అని భావించే వస్తువులను విశ్లేషించి వాటినన్నింటిని ప్రక్కకు తోసెయ్యాలి. అన్నిటిని మించి, అతీతంగా ఏది మిగులుతుందో అదే 'ఆత్మ' అని తెలుసుకోండి'' అని చెప్పింది.

హేమలేఖ యొక్క సూచనలను గ్రహించిన హేమచూడుడు ఒక ఏకాంత భవనం చేరి, లోపలికి ఎవరినీ అనుమతించవద్దని సేవకులను ఆజ్ఞాపించాడు. భార్య తెలిపిన విషయాలపై పునర్విమర్శన మొదలుపెట్టాడు. "ఆత్మను తెలుసుకొనక పోయినంత కాలం స్వప్నంలో చేసిన పనుల లాగ, మిగతవి అన్నీ వృథాయే. ఈ విషయాలన్నింటిని మరింతలోతుగా పరిశీలించాలని నిశ్చయించుకున్నాడు. నా ఇల్లు, సంపద, రాజ్యము, ఖజానా, స్త్రీలు, పశువులు - ఇవేవీ 'నేను' కాను. అవి అన్నీ 'నావి' అంతే. ఈ శరీరమే 'నేను' అని అనుకొంటున్నాను. కాని అది ఒక పరికరం, పనిముట్టు మాత్రమే. ఎముకలు, మాంసం, నెత్తురుతో నిర్మితమైన ఈ శరీరం క్షణక్షణం మార్పులు చెందుతూ వుంటుంది. అది మార్పు అన్నది ఎఱుగని 'ఆత్మ' ఎలా అవుతుంది? మెలకువ స్థితిలో వున్నప్పుడు నాకు ఈ ఒక్క శరీరమే వుంటుంది. కాని స్వప్నావస్థలో పలు శరీరాలను ధరిస్తాను. ఎప్పుడూ ఎఱుకలోనే వున్నప్పటికి, ఆ యథార్థ, పరిశుద్ధమైన ఎఱుకను గ్రహింప లేకున్నాను. ఈ అశక్తికి కారణం ఏమిటి? అనాత్మ (ఆత్మ కాని)కు సంబంధించిన పలు అంశాలు అన్వేషణను అడ్డుకొనడం వల్ల ఇలా జరుగుతోందని తోస్తోంది. ఆత్మను ఎఱుకపరచుకొనే ప్రయత్నాలను అడ్డుకొంటున్నాయన్న భావన నా మనసు యొక్క ప్రమేయం లేకుండ జరగదు" అంటూ తర్కించుకున్నాడు.

తన ఆలోచనలకు బలవంతంగా కళ్ళెం వేశాడు. వెంటనే ఒక ఆలోచనారహితమైన శూన్య స్థితిలోనికి జారుకున్నాడు. మనసు ఒక స్థిరమైన స్థితికి చేరిన దశలో ధ్యానంలోనే వున్నాడు.

అప్పుడు పరిధులు లేని ఒక జాజ్వాల్యమానమైన వెలుగు తోచింది. కొద్దిసేపటి తరువాత సాధారణ స్పృహలోనికి వచ్చాడు. తాను పొందిన అనుభవంలో స్థిరత్వం లోపించిందని గ్రహించి, అదే ప్రక్రియను మళ్ళీ సాగించి తన లోతుల్లోనికి దూసుకుపోయాడు. ఈ సారి చాలాసేపు నిద్రపోతూ అద్భుతమైన కలలను కన్నాడు. మెలకువ వచ్చిన తరువాత నిరాశ, నిస్పృహలకు లోనయ్యాడు. స్వప్న స్థితిలోనికి ఎందుకు వెళ్ళానని ఆలోచించసాగాడు. అంతకు ముందు తాను అనుభవించిన శూన్యస్థితి, ప్రకాశవంతమైన వెలుగు కూడ స్వప్నావస్థలోని అంతర్భాగాలు అయివుంటాయని అనుమాన పడ్డాడు. తన మనసును మరొకసారి అదుపులో పెట్టి కొంతసేపు ఆలోచనారహిత స్థితిలో వుండిపోయాడు. అప్పుడు పరమానందాన్ని పొందాడు. బాహ్య ప్రపంచ స్పృహ లేకుండ అది నిద్రావస్థలాగ వుంది. కాని అపూర్వమైన ఆనందానికి కారణం అతనికి అర్థం కాలేదు. దానికి కారణం ప్రత్యేకించి ఏమీ లేదని పించింది. అలాంటి అనుభవాలు ఆత్మసాక్షాత్కార సాధనా మార్గం యొక్క పలు దశలలో భాగమా అని తనను తాను ప్రశ్నించు కున్నాడు. విషయమేమిటో తేల్చుకుందామని భార్య కోసం కబురుపెట్టాడు.

## ఆత్మ నిరంతరం ప్రత్యక్షంగానే వుంటుంది

హేమచూడుని వద్దకు వచ్చిన భార్య అతను ప్రశాంత మనస్కుడై వున్నాడని గ్రహించింది. రాకుమారుడు "నీ సలహా మేరకు ఆత్మాన్వేషణ మొదలుపెట్టాను. నాకు వివిధ దృశ్యాలు, అనుభవాలు ఎదురయ్యాయి. మానసిక వ్యాపారాల కారణంగా

నిరంతర అన్వేషణ మసకబారుతుందని గమనించి బలవంతంగా నా ఆలోచనలను అణచిపెట్టి, ప్రశాంతంగా ఉండిపోయాను. పలు అనుభవాల తరువాత ఒక ఉత్కృష్టమైన ఆనందం నన్ను చాలా సేపు ముంచెత్తింది. ఆత్మ అంటే అదేనా? కాదా? దయచేసి నా అనుభవాలను విశ్లేషించి తగిన సూచనలు ఇవ్వాలి'' అని హేమలేఖను కోరాడు. హేమలేఖ మృదువుగా ''వినండి, మనసును అంతర్ముఖం చేసుకునే మీ ప్రయత్నాలు శుభ సూచకాలు. కాని వాటివల్ల ఆత్మ సాక్షాత్కారం అంటూ క్రొత్తగా ఏమీ పుట్టుకురాదు. ఆత్మ అన్నది నిరంతరం ప్రత్యక్షంగా వుంటున్నదే. ఏదో ఇతర కారణంగా క్రొత్తగా వచ్చేది ఆత్మ కానేరదు. ఆత్మ, ఆత్మగా ఉండని క్షణం ఏదైనా వుంటుందా? మనసును అదుపులో వుంచినంత మాత్రాన అది క్రొత్తగా రావడమంటూ వుండదు.

''ఆత్మ ఎల్లప్పుడూ వున్నదే అయినప్పటికి, మీకు దానితో 'పరిచయం' లేదు కాబట్టి మనసును అదుపులో వుంచుకున్న పరిస్థితుల్లో కూడ మీరు దానిని గుర్తించలేరు. జాగ్రత్తగా గమనించండి. శూన్యతను అనుభవించడానికి ముందు, మనసును అదుపులో ఉంచిన తరువాత, ఆ మధ్యకాలంలో (అది కొద్ది సమయం మాత్రమే) ఈ రెండు అనుభవాలు లేని ఒక స్థితి వుంటుంది. ఆ తాత్కాలిక స్థితియే శుద్ధ, భావాతీత సుఖ స్థితి అని గుర్తుంచుకోవాలి. ఆ స్థితిలో అందరూ మోసపోతారు. ఎందుకంటే, వాళ్ళ మనసులు బాహ్య దృష్టికి అలవాటు పడి వుంటాయి. పండితులు, యోగులు కూడ ఆత్మను క్రొత్తగా సాధించడమంటూ వుండదు. అది అప్పటికే ప్రత్యక్షంగా వున్నది.

నిలకడగా వుండడం వల్ల ఆత్మ దర్శనమవుతుందే గాని ఎటో వెదకుతూ పోవడం వల్ల కాదు. ఆలోచనాశూన్యత వల్ల లభిస్తుంది. సాక్షాత్కారాని కోసం ప్రయత్నం చేయడమన్నది తన తల నీడను తన కాలితో తొక్కడానికి చేసే ప్రయత్నం లాగ వుంటుంది. ప్రయత్నం చేసే కొద్దీ అది మరింత దూరమవుతుంది.

**నిజ స్వరూపాన్ని గుర్తించాలి**

ప్రజలు ఆకాశం (ఈథర్)ను అర్థం చేసుకొనగలిగిన్నప్పటికి దాని ఉనికిని గుర్తించరు. ఎందుకంటే ఆకాశంలోని వస్తువులను గురించిన ధ్యాస వాళ్ళను అలా చేస్తుంది. ఆకాశంలోని విశ్వాన్ని గుర్తించినప్పటికీ, దానిని ఆవరించి వున్న ఆకాశాన్ని పట్టించుకోరు. ఆత్మ విషయంలో కూడా అంతే. మానసిక రూపాలపై శ్రద్ధ చూపుతారు కాని వాటికి కారణమైన మనసులోని చైతన్యాన్ని పట్టించుకోరు''.

హేమచూడుడు భార్య మాటలను శ్రద్ధగా వింటూ, విషయాలను గ్రహిస్తున్నాడు. హేమలేఖ, ''ఈ ప్రపంచము జ్ఞానం, తెలిసిన వస్తువులతో నిండి వుంది. ఇంద్రియాల చేత గ్రహింపబడే వస్తువులు అనాత్మలు (ఆత్మకానివి). జ్ఞానం తెలుసుకొనగోరు వారి మీద ఆధారపడి వుంటుంది. ఈ ప్రక్రియలో తెలుసుకొనగోరు వాడు (వ్యక్తి) మాత్రమే యథార్థ ఉనికి గలవాడు. ఆ విషయం నిర్ధారించడానికి ఏ పరీక్షలు అవసరం లేదు. ఋజువు చేయనవసరం లేకుండ తెలియబడగలది మాత్రమే సత్యం, యథార్థం. మిగిలినవి ఏవీ అలాగ కాదు. అందుకే రాకుమారా! స్థిరమైన

మనసుతో మీ నిజ స్వరూపాన్ని గుర్తించండి. అదే కలత చెందు తున్న మనసులోని ఒకే ఒక శుద్ధ, అవిభక్త చైతన్యం.

“నిద్ర, మెలకువల మధ్య వున్న స్థితిని, రెండు వస్తువుల గుర్తింపు మధ్య వున్న విరామ సమయాన్ని, అంటే రెండు అవగాహనల మధ్య వున్న ‘ఖాళీని’ స్థిరమైన మనసుతో గుర్తెరగండి. అదే నిజమైన ఆత్మ. అందులో స్థిరంగా వున్నప్పుడు మీరు భ్రమకు లోనుకారు. మీ మనసును బాహ్య దిశగా పోనివ్వకండి. అంతర్ముఖులు కండి. మనసును అదుపులో వుంచుకుని ఆత్మకోసం అన్వేషిస్తూ, అలా గమనించేవాడు కూడ ఉనికి యొక్క సారం, అంటే ‘ఆత్మ యొక్క ఆత్మ’ అని గుర్తెరగాలి. ‘నేను చూస్తాను’ అన్న భావన నుండి దూరంగా వుండండి. ఈ చూడడం, చూడకపోవడం అన్నవాటి మధ్య అతీతమైన వస్తువే ‘నీవు’ ఆలస్యం చేయకుండ పురోగమించండి” అని హేమలేఖ ముగించింది. హేమలేఖ సూచనలను క్షుణ్ణంగా పాటించిన హేమచూడుడు ఆమె వర్ణించిన స్థితిని సాధించి, ఆత్మ తప్ప మరి దేనిని ధ్యాసలోనికి రానీయక అలాగ చాలాకాలం పాటు ప్రశాంత స్థితిలో వుండిపోయాడు.

తన అన్వేషణలో ఇదే ఆఖరు దశ కాదని హేమచూడుడు తొందరలోనే తెలుసుకుంటాడు.

*(సశేషం)*

# Mind Is the Cause For Suffering

Dr. K. Subrahmanian (Talk no.19)

Every religion tries to explain the reason for 'suffering' in its own way. But these explanations will not be satisfactory to all. Hindus say that 'prarabdha karma', our past actions, are the cause. But then, one has to trace back the chain of several lives and answer the question what caused the first action. Christians talk about Adam and Eve; Eve being tempted by the serpent and tempting Adam in turn. This caused the 'fall of man' according to them. The question then arises, 'Who asked the serpent to tempt Eve?' If the answer is God, you will ask, 'Why did He do it?' There is no answer to this. No philosophy, no religion gives totally satisfactory answer to all people about the cause of suffering. Differences in cultures and scriptures make different sets of people accept different concepts. There is of course commonality in all religions when it comes to values like speaking the Truth, being kind to all, showing respect to parents and mentors or Acharyas and so on. For example, no religion is against Satya or Truth. Even a liar respects Truth by saying, "I am only speaking the Truth!" These are commonly accepted Dharmic values. Each religion may have different ideas of God, some religions do not even talk about God, but certain values like Satya are universal.

Another thing which is common to all of us, irrespective of caste, color, creed, religion, country or sex is this: suffering and the urge to know what causes suffering. All of us suffer and each one tries to give some reason or the other as to why we suffer. The most difficult thing is mental suffering. Take the example of an unexpected delay in the arrival of a

loved one. When the delay is inordinate, you find it difficult to concentrate on anything except on the person who didn't return. You do not feel like eating even though it is well past eating time. When you are mentally upset, physical demands will be forgotten. And what is more, we imagine all kinds of things. We start worrying, 'Could this have happened or could that have happened?' In fact, people talk about the agony of being in hell. If anything close to it exists, it is the the uncertainty about events. You suffer mentally, even though in reality nothing might have actually happened. Mind projects many things and causes unwarranted suffering. Some people break into a sweat because it is unbearable. And when the person turns up, you are so delighted and relieved. Unless you have the grace of the Guru, it will be difficult to understand these things. Then your hunger returns and you sit down and eat! In other words, what you consider to be physical is actually mental. If you are mentally not all right, you are not hungry at all.

Suppose you have a very bad headache and unexpectedly, somebody you dislike visits you. The moment you see that person, your headache becomes worse! It is the same headache but seeing that person has made it worse. If on the other hand when somebody you love walks in, you forget your headache at least for some time. In other words, it is there physically, but increase or decrease in this is caused by the mind. Now, extend this. When you like everybody in this world, without any distinction of any kind whatsoever, you realize that there is no headache. When I do not make a distinction between you and me, when no likes and dislikes exist in me, when I have no distinction between a headache and something that is not a headache, in fact if I don't have

any kind of attitude at all, then I won't even have a headache! This is how it is, in the case of a jnani. The jnani says, I see myself in others and others in me. When the mind is involved, then the body is involved. When the mind is agitated, the body does not function normally. What is important to realize is this: it is not the body but it is the mind that is at the root of suffering.

